
వారంతా కొబ్బరికాయలు కొట్టి అమ్మవారి మొక్కు తీర్చుకున్నారు.

అమ్మవారికి తీపి వంటకాలే ఎక్కుతాయి. దేవర ముందు ఉన్న పిశాచగణానికి మేకపోతులు, దున్నపోతులను బలి ఇస్తుండడం తమ గ్రామ సంప్రదాయం అని వారంటూ ఉంటారు. గుడి కెదురుగా పాతిన కర్రల మధ్యే దేవరపోతును నిలిపి బలవంతులైన ఐదారు మంది యువకులు తాళ్ళతో కట్ట ఇరువైపులా నుంచున్నారు. పూజారి వచ్చి పోతు నుదుట బండారు. కుంకుమ వేసి వెనుతిరిగాడు. అనాదిగా వీరస్వామి కటుంబీకులే దేవరపోతుల నరకువారు. వీరస్వామి సానబట్టిన గండ్రగొడ్డలి భుజాన పెట్టుకుని దొర యానాదిరెడ్డి పాదాలు మొక్కి ఆజ్ఞ తీసుకుని కోర మీసం మెలిపెట్టుకుంటూ పోతు చెంతకొచ్చాడు. పోతు కొమ్ములకు తాడుకట్ట ముగ్గురు యువకులు ముందువైపు దాని మెడ వంచినట్టు పట్టుకున్నారు.



నరికేందుకు చక్కని వీలు కలగగానే వీరస్వామి గొడ్డలి పైకి లేపాడు. జనమంతా ఊపిరి బిగబట్టి చూస్తున్నారు. గొడ్డలి ఒక్క వేటుకు పోతు అంబా అనే అరువుతో బాటు రక్తం చిమ్మి పక్కవారి దుస్తులు ఎర్రనయ్యాయి. ఆ రక్తం అలా చిల్లిపడ్డ కుండలా ప్రవహిస్తోంటే మెడ ఎంతవరకు తెగిందో కనిపించదని పక్క నుంచి ఓ వ్యక్తి పోతు మెడపై కడవతో నీరు కుమ్మరిస్తున్నాడు. వీరస్వామి మరో



## నా గురించి నేను

మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ మండలం సంగంబండ గ్రామంలో 48 ఏళ్ళ క్రితం ఓ సామాన్య రైతు కుటుంబంలో పుట్టాను. నా 15వ ఏటనే నాన్న చనిపోవడంతో పదవ తరగతితోనే చదువుకు ఫుల్ స్టాప్ పడింది. అంతవరకైనా చదివించిన మా అమ్మకు ఆజన్మాంతం ఋణపడి ఉంటాను. వృత్తి వ్యవసాయం. నా ఇద్దరు సోదరులు, కూతురు కవిత ప్రోద్బలం మేరకు రచనలు చేస్తుంటాను. నా తొలి కవిత 1972లో ముక్కామల నాగభూషణం సంపాదకత్వంలో వచ్చే 'ప్రగతి' వారపత్రికలో అచ్చైంది. ఆ తర్వాత హైదరాబాద్ శ్రీనివాస సాహితీ సమితి సంకలనాలలో కొన్ని కవితలు యోజన పక్షపత్రికలో చాలా కవితలు వచ్చాయి. ఇంకా స్వాతి, మయూరి, జ్యోతి మాస పత్రికలో, ఆంధ్రజ్యోతి వారపత్రికలో రచనలు ప్రచురణ పొందాయి. ఉదయం దినపత్రిక ఆదివారం అనుబంధంలో 1987లో ఇదో ప్రపంచం శీర్షికలో ధారావాహికంగా రచనలు పబ్లిష్ అయ్యాయి. ఆకాశవాణిలో కవితలు, లలిత గేయాలు కూడా ప్రసారం అయ్యాయి. 1997 ఆంధ్రజ్యోతి న్యూజెర్సీ (తెలుగు కళాజ్యోతి) వారు సంయుక్తంగా నిర్వహించిన పోటీలో బలిపశువు, అనే నా కథకు కన్సొలేషన్ బహుమతి లభించినందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి సంపాదకులకు నా కృతజ్ఞతాభినందనలు.

ఇతరత్రా...

1978లో కేంద్ర ప్రభుత్వం హోం మంత్రిత్వ శాఖ అన్ని ప్రాంతీయ భాషల్లో నిర్వహించిన అగ్నిప్రమాద నివారణ నినాదాల పోటీలో (తెలుగు) నాకు ద్వితీయ బహుమతి లభించింది. స్వాతి వారపత్రిక నిర్వహించిన సినిమా పాటల జాక్‌పాట్ పోటీల్లో కన్సొలేషన్ ప్రైజ్ వచ్చింది.

— సంగబండ జగన్నాథరెడ్డి, మక్తల్

